తెలంగాణ
గత వైభవం పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-07-2025,గురువారం

## పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.



**జూలై17,హైదరాబాద్:** మాజీ సర్పంచ్ల జెఏసి అధ్యక్షుడు యాదయ్య గౌడ్ పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్ల జేఏసీ అధ్యక్షుడు సుర్వియాదయ్యగౌడ్ సిఎం, పంచాయితీరాజ్ శాఖ మంత్రికి ఒక ప్రకటనలో విజప్తి చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ ఈ నెల 18న( శుక్రవారం) ఉదయం 11 గంటలకు ఇందిరాపార్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల చాలా మంది సర్పంచ్లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం.గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకుని, తమ స్వంత ఖర్చులతో చేసి, వడ్డీకి డబ్బులు తెచ్చి ప్రభుత్వ ఆదేశాలకు చేసిన సర్పంచ్లు ఇప్పుడు ఆ బిల్లులు రావడం ఆలస్యం కావడంతో భయంకరమైన ఒత్తిడిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసిన డబ్బులకు వడ్డీలు పెరిగిపోతున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం >>2

## చంద్రబాబుతో భేటీ.సీఎం రేవంత్ పై కేటీఆర్ ధ్వజం



**జూలై17,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి** ఢిల్లీ పర్యటనపై మాజీమంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబుతో జరిగిన భేటీనేపథ్యంలో తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర జలశక్తి మంత్రితో జరిగిన భేటీలో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించలేదు అనే విషయం తేటతెల్లమవుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇదంతా ఒక గురుదక్షి ణ కోణంలో జరుగుతోం దంటూ ఆయన ఎద్దేవా చేశారు. గోదావరి జలాలపై బుకాయింపు?గోదావరి జలాలఅంశాన్ని ప్రధానంగా ప్రస్తావించిన కేటీఆర్-రేవంత్ నిజంగా తెలంగాణ ముఖ్యమంత్రి అయితే, రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం పోరాడాల్సిందని అన్నారు. గోదావరి నీటిని గుదిబండల మీద అప్పగించడమే రేవంత్ లక్ష్యమా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతోమంది త్యాగాలు చేశారు, ఇప్పుడు సీఎం స్థానంలో ఉన్నవాడు వారి ఆశయాలను తాకట్టు పెట్టకూడదని హితవు చెప్పారు. కేటీఆర్ హెచ్చరిక ప్రాంతీయ హక్కుల పరిరక్షణ విషయంలో కేటీఆర్ గంభీరంగా స్పందించారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి కొడతాం, కానీ ప్రాంత వాడు మోసం చేస్తే ఇక్కడే పాతిపెడతాం"అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన వారిని మోసం చేయడం తగదన్నారు. ఈవ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. చంద్రబాబురేవంత్ భేటీ అనంతరం తెలంగాణలో రాజకీయ వేడి మళ్లీ పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

# కాళేశ్వరం అక్రమాలపై ఇడి ఫోకస్



.అవినీతి అధికారులపై విచారణకు నిర్ణయం
.కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి
.ఈడీ అధికారులు ప్రభుత్వానికి లేఖ!
.కాళేశ్వరం ప్రాజెక్టు విజయవంతమా వైఫల్యమా?

**జూలై16,హైదరాబాద్:** బిఆర్ఎస్ సర్కారు హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లో కీలక హోదాలో పనిచేసి ఆ తరువాత అవినీతి ఆరోపణలపై ఎసిబి కేసుల్లో ఇరుక్కుని అరెస్టయిన అధికారులపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ దృష్టి సారించింది. కాళేశ్వరంలో ఇఎన్సిగా పనిచేసి ఎసిబికి పట్టుబడ్డ వారు ఇద్దరయితే ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వుండి దొరికిపోయిన వారు మరొకరు. వీరి వద్ద వందల కోట్ల రూపాయల ఆస్తులు వుండడం, కోట్లాది రూపాయల నగదు, బంగారు నగలు పట్టుబడడం ఎసిబి అధికారులను సైతం ఆశ్చర్య ప రిచింది. నీటి పారుదల శాఖ చరిత్రలో ఇంత భారీ స్థాయిలో ఇఎన్సీలతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ స్థాయి, ఇతర స్థాయి అధికారులు పట్టుబడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి ఎసిబికి పట్టుబడ్డ వారిలో భూక్యా హిరిరాం నాయక్, మురళీధర్ రావులు ఇఎన్సి హోదా కలిగిన వారు కాగా నూనె శ్రీధర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హోదా కలిగిన అధికారి. ఇందులో మురళీధర్ రావు పదవీ విరమణ చేసినా 13 ఏళ్లుగా అక్కడే కొనసాగు తున్నారు. మిగతా ఇద్దరు సర్వీసులో వుండి ఎసిబికి దొరికిపోయారు. భూక్యా హరిరాం నాయక్ భార్య సైతం నీటి పారుదల శాఖలోనే ఇఎన్సిగా వుండడం, ఆమెపైనా అవినీతి ఆరోపణలు వుండడంతో ఎసిబి దీనిపైనా వివరాలు సేకరించింది. వీరితో పాటు >>2

# అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రానికి సాయం చేయండి: చంద్రబాబు



.కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన సిఎం చంద్రబాబు
.స్పోర్ట్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు కు నిధులు మంజూరు
.2024-29 స్పోర్ట్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్
.చంద్రబాబు బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు?

**జూలై17,విజయవాడ:** అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజప్తి చేశారు. ఢిల్లీలో రెండో రోజు పర్యటిస్తున్న సిఎం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.స్పోర్ట్స్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కు నిధులు మంజూరు కృష్ణానది తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సిఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సిఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్సా ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ.27 కోట్లు, గుంటూరు బిఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడలా అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు. >>2

# బోయింగ్‌లో ఆ సమస్య లేదు-ఎయిర్ ఇండియా



**జూలై17,అహ్మదాబాద్‌లో జరిగిన** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై విచారణ జరుగుతోంది. ప్రమాదానికి కారణంగా ఫ్యూయెల్ కంట్రోల్ స్విచ్‌లు ఆకస్మాత్తుగా కట్‌ఆఫ్ కావడమే అని ప్రాథమికంగా భావిస్తున్నట్లు ఎయిర్ క్రాష్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పేర్కొంది. ఫ్యూయెల్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో యంత్రాలు పని చేయకపోవడంతో విమానం ప్రమాదానికి గురైందని తేలింది. ఈ నేపథ్యంలో విమానాల్లో ఫ్యూయెల్ కంట్రోల్ వ్యవస్థపై దేశవ్యాప్తంగా తనిఖీలు ప్రారంభమయ్యాయి. డీజీసీఏ ఆదేశాలు-అన్ని విమానాల్లో తనిఖీలు ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఒక కీలక ఆదేశాన్ని జారీ చేసింది. జూలై 21వ తేదీ లోగా దేశంలో ఉన్న బోయింగ్ 787, 737 మోడల్ విమానాలను పూర్తిగా తనిఖీ చేయాలని సూచించింది. ప్రత్యేకంగా ఫ్యూయెల్ కంట్రోల్ స్విచ్ లాకింగ్ మెకానిజం పనిచేస్తున్నదో లేదో పరిశీలించాల్సిందిగా ఆదేశించింది. ప్రమాదం ప్రమాదంగా మిగిలిపోకుండా ముందు జాగ్రత్త చర్యలతో భద్రతను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. బోయింగ్ 7878లో సమస్య లేదు-ఎయిర్ ఇండియా వివరణ ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా స్పందించింది. తమ వద్ద ఉపయోగంలో ఉన్న బోయింగ్ >>2

# కేంద్రాన్ని ఇరుకున పెట్టేలా కాంగ్రెస్ వ్యూహం!



**జూలై17,ఢిల్లీ :** జూలై 21 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీకీలక వ్యూహాన్ని అమలు చేయను ంది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్, జాతీయ భద్రత పరిస్థితి, జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తీసివేయడంపై కొనసాగుతున్న అనిశ్చితి వంటి అంశాలను ప్రస్తావించాలనే ఆలోచనలో ఉంది. ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని పార్లమెంటులో సవాల్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. నిరుద్యోగం, రైతు సమస్యలపై దృష్టి దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగసమస్య, రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం కూడా కాంగ్రెస్ ప్రస్తావించనున్న ప్రధాన అంశాలలో ఒకటిగా ఉంది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడ ంలో కేంద్రం విఫలమైందని ఆరోపించాలన్న వ్యూహంతో ముందుకెళ్తోంది. అలాగే, రైతులకు సరైన మద్దతు ధరలు లభించకపోవడం, సాగు ఖర్చులు పెరిగిపోవడం వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తోంది. అభిశంసన తీర్మానం. రాజకీయంగా వేడి ఈ సమావేశాల్లో మరో కీలక పరిణామంగా, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈతీర్మానం చర్చకు వస్తే, అది రాజ్యాంగ వ్యవస్థల మధ్య బలమైన చర్చలకు దారితీయవచ్చు. కాంగ్రెస్ పార్టీ దీన్ని కూడా ఒక కీలక వ్యూహాత్మకంగా వినియోగించేందుకు సిద్ధమవుతోంది. మొత్తం మీద వర్షాకాల సమావే శాల్లో కేంద్రాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు కాంగ్రెస్ బలమైన వ్యూహాలతో బరిలో దిగుతోంది.


# సీతారాం తండాకు వెళ్దాం- జగదీశ్ రెడ్డి సవాల్

**జూలై17,సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని మాజీ సీఎం కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అసలు వాస్తవాలపై, రైతులకు అర్థమయ్యే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు నీళ్ళొచ్చాయో లేదో రైతుల వద్దకే వెళ్లి తెలుసుకుందం అని దమ్ముంటే రా..చిన్న సీతారాం తండాకు వెళ్లాం.. అక్కడి రైతు చేతికే చెప్పు ఇద్దాం, వాళ్ల భూములకు నీళ్ల అందలేదంటే నన్ను కొడతారు. నీళ్లు అందినా యంటే నిన్ను కొడతారని ఎద్దువా చేశారు. ఇంటి దొంగలను దొరకబట్టి. ఇక్కడనే పాతి పెట్టాలె, కండ్ల ముందు నీళ్లు పోతుంటే, రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు, కాళేశ్వరంపై కాంగ్రెస్ వర్గం మీడియా దుష్ప్రచారం చేసిందని ఆరోపించారు. కూలిందన్న ప్రాజెక్టుపై నేనే స్వయంగా కారులో పర్యటన చేసినట్టు చెప్పారు. ఆ దారిలో 9 కిలోమీటర్లకు పైగా ఇసుక లారీలు అగి ఉన్నాయన్నారు ప్రపంచంలోనే అద్భు తమైన ప్రాజెక్టు నిర్మించిన ఘనత కేసీఆర్ ది మాత్రమే. పొలాలు ఎందుకు ఎండినయో సమాధానం చెప్పాలి సూర్యాపేట జిల్లాకు లక్షలాది ఎకరాల్లో కాలేశ్వరం నీళ్లందించినం. కాలేశ్వరం కూలేశ్వరం అయిందని కాంగ్రెస్ బిజెపిలో విష ప్రచారం చేశాయి, కన్నెపల్లి నుంచి 380 కిలోమీటర్ల మేర ప్రవహించి సూర్యాపేటకు నీళ్లు వస్తున్నాయి. ఇసుక దందా కోసమే కాలేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం లేదు. దీంతో రేవంత్ కు స్వామి కార్యం, స్వకార్యం రెండూ నెరవేరుతున్నాయి. పోయిన యాసంగిలో >>2

# లోకేష్ బాటలో జగన్



**జూలై17,దేశవ్యాప్తంగా హిందీ** భాషకు సంబంధించి చర్చ, విమర్శలు కొనసాగుతున్న తరుణంలో, ఆంధ్రప్రదేశ్ నుంచి కీలక రాజకీయ నాయకుల వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశమయ్యాయి. ఇటీవల మంత్రి నారా లోకేశ్ జాతీయ మీడియాతో మాట్లాడుతూ హిందీ జాతీయ భాషే" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపగా, కొందరు వాటిని సమర్థించగా మరికొందరు తీవ్రంగా విమర్శించారు. జగన్ వ్యాఖ్యలు-హిందీ కచ్చితంగా జాతీయ భాషే ఇప్పటికే నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై వివాదం నడుస్తుండగానే, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులు హిందీ జాతీయ భాషేనా?" అని ప్రశ్నించగా, జగన్ స్పష్టంగా హిందీ కచ్చితంగా జాతీయ భాషే, అందులో చర్చించాల్సిందేమీ లేదు" అని తెలిపారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో ఈ అంశం మరోసారి వేడెక్కింది. ప్రజా స్పందన -మతిభ్రమ లేదా స్పష్ట?తెలుగు రాష్ట్రాల్లో హిందీని జాతీయ భాష"గా స్వీకరించాలన్న అభిప్రాయంపై విభిన్న స్పందనలు వస్తున్నాయి. రాజ్యాంగ పరంగా భారత్‌కు ఏకైక జాతీయ భాష లేదన్న నిపుణుల అభిప్రాయం వెలువడుతోంది. కేంద్రం హిందీని అధికార భాషగా గుర్తించినా, దాన్ని జాతీయ భాషగా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో లోకేశ్, జగన్ వంటి ప్రముఖ నేతల వ్యాఖ్యలు భాషా భవితపై సందిగ్ధతను కలిగిస్తున్నాయి. హిందీకి వ్యతిరేకంగా నిలబడ్డ ద్రవిడ రాష్ట్రాల్లో ఈ ప్రకటనలు మిశ్రమ స్పందనకు దారితీసే అవకాశముంది.

## వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ



**జూలై17,**గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ మైనింగ్ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సతీశ్ శర్మ, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం, ఈనిర్ణయం వెలువరించి ంది. ఈ సందర్భంగా అక్రమ మైనింగ్ కేసు లో ఏపీ ప్రభుత్వ వాదనలు వినకుండా వంశీకి ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని ధర్మాసనం తప్పుబట్టింది. వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో భారీఎదురుదెబ్బ వల్లభనేని వంశీకి సుప్రీం కోర్టులో భారీ ఎదురుదెబ్బ మెరిట్స్ ఆధారంగా ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. ఇరువురి వాదనలు విని, మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. తాము కేసుమెరిట్స్ తో పాటు, పీటీ వారెంట్స్ లోకి వెళ్లడం లేదని తెలిపింది. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకో ర్టుకు తెలిపారు. దీంతో, ప్రభుత్వం కౌంటర్ దాఖ లు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ధర్వాసనం ఆదేశించింది.

## కాళేశ్వరం అక్రమాలపై ఇడి ఫోకస్

>> మరికొందరు నీటి పారుదల శాఖ అ ధికారులు కూడా ఎసిబికి దొరికిపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని ఆరోపణలు వస్తుండడం, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ప నిచేసిన పలువురు ఉన్నతాధికారులు ఎసిబి కేసుల్లో పట్టుబడి, వందల కోట్ల రూపాయల ఆస్తులు కలిగివుండడంతో ఈ మొత్తం వ్యవహారంపై పూ ర్తిస్థాయి విచారణకు ఈడీ రంగం సిద్ధం చేసింది. ఈడీ అధికారులు ప్రభుత్వానికి లేఖ! కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసి ఎసిబికి పట్టుబడ్డ అవినీతి అధికారుల వివరాలను తమకు అందజే యాలని ఈడీ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించారు. దీని తరువాత ఈ వ్యవహారంపై ఈడీ అధికారులు మరో కేసు నమోదు చే సి విచారణ చేసే వీలుంది. ఈడీకి అందిన సమాచారం మేరకు తాజాగా అరెస్టయిన ఇఎన్సీ మురళీధర్ రావు కుమారుడు అభిషేక్ రావు ఓ కంపెనీ నెలకొల్పగా అందులో నీటి పారుదల శాఖలో అక్రమార్కులు భారీగా పెట్టుబడులు పెట్టారు. దీనిపై పక్కా సమాచారం సేకరించిన ఈడీ అధికారులు కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసి అవినీతి కేసులో అరెస్టయిన వారి వివరాలను తీసుకుని, వారిపై చర్యలకు ఏర్పాట్లు చేస్తున్నారు .

## పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.

>> ఎంతోమందిని ఆత్మహత్యలు చేసుకునే స్థితికి నెట్టేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి పనిచేసిన వారికి ఇది లభించాల్సి న న్యాయమైన జీతం అనుచితంగా పెండింగ్ లో వేయడం చట్ట విరుద్ధమన్నారు. పెండింగ్ బిల్లులపై వెంటనే ప్రభుత్వం స్పందించక పోతే బాధితుల జాబితా పెరుగుతూనే ఉంటుందన్నారు. పెండింగ్ బిల్లుల అంశంపై ప్రభుత్వం స్పందిచక పోతేబాధిత మాజీ సర్పంచ్లు ఉద్యమానికి దిగక తప్పదని ఆయన హెచ్చరించారు .

## అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రానికి సాయం చేయండి

>> చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం. ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025 ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు. ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సిఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఏపీకి చెందిన కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. చంద్రబాబు బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు? చంద్రబాబు అమరావతిలో, రాష్ట్ర రాజధాని ప్రాంతంలో, బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనికోసం కేంద్ర ఆరోగ్య మంత్రిగా ఉన్న మన్సుఖ్ మాండవీయను కలిసి అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రానికి సహాయం అందించాలని కోరారు.

## బోయింగ్‌లో ఆ సమస్య లేదు-ఎయిర్ ఇండియా

>> 7878 విమానాల్లో ఫ్యూయెల్ కంట్రోల్ స్విచ్‌ల లాకింగ్ మెకానిజంలో ఎలాంటి లోపాలు లేవని స్పష్టం చేసింది. అన్ని విమానాలు సురక్షితంగా ఉన్నాయని, ప్రస్తుతానికి ఎలాంటి ఆందోళన అవసరం లేదని తెలిపింది. ప్రయాణికుల భద్రతే తమకు ప్రధానం అని ఎయిర్ ఇండియా స్పష్టం చేస్తోంది. డీజీసీఏ ఆదేశాల మేరకు తనిఖీలు కొనసాగుతున్నాయని, ఏవైనా లోపాలు గుర్తించినట్లయితే వెంటనే చర్యలు తీసుకుంటామని సంస్థ పేర్కొంది.

## సీతారాం తండాకు వెళ్దాం- జగదీశ్ రెడ్డి సవాల్

>> పొలాలు ఎందుకు ఎండినయో సమాధానం చెప్పాలి. నీళ్లు పారె కాలువల్లో నేడు తుమ్మలు, సర్కారు చెట్లు మొలుస్తున్నాయ్, చంద్రబాబు లాంటి నీటిదొంగలతో చర్చలెందుకు, మేడిగడ్డలో ఒకటి, రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినయ్, మోటార్లు పాడైతే రిపేర్ చేయించుకోమా, కుంగిన పిల్లర్ను రిపేర్ చేయకుండా, కుంటిసాకుతో రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నారు, చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా గోదావరిలో 38 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్ లు అన్ని. ఆరోపణలు తప్పని 203 కిలోమీటర్ల మీద సొరంగాలు.. 1531 కిలోమీటర్ల మేర గ్రావిటీ కెనాల్స్, 98 కిలోమీటర్ల మేర ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్టు, 240 టీఎంసీల నీటి వినియోగం ఉన్నది. ఇది కాలేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపం, ఇప్పుడు నీళ్ల ఇస్తే కాళేశ్వరం పైన చేసిన ఆరోపణలు తప్పని తేలుతుందని భయం, కెసిఆర్కు మంచి పేరు వస్తుందని మరో భయం పట్టుకుంది. ఇప్పుడు నువ్వు ఏదో కుంటి సాకులు చెబితే రైతులు నమ్మరు, ఇకనైనా చంద్ర బాబుకు గులాంగిరి మాని.. తెలంగాణ రైతాంగంపై దృష్టి పెడితే మంచిది. నీళ్లు ఇస్తే రైతులు పంట సాగు చేసుకుని బాగుపడతారని రైతులతో రాజకీయం చేస్తే మంచిది కాదని అన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పిన విషయాన్ని పూర్తిగా తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పై మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు



జూలై17,మెదక్: మేము రోడ్ పైన ఉంటాం ఇళ్లలోకి రాము, మా దాడి ని తట్టుకోలేరు. మాజీ ఏ మ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు తెలంగాణ లో త్వరలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని మల్కాజిగిరి మాజీఎమ్మెల్యే మైనం పల్లి హనుమంత్‌రావు అన్నారు. మెదక్ పట్టణం లోని చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఓపెనింగ్ కార్యక్రమంకు హాజరై మీడియాతో మాట్లాడారు. బావ బావ్మార్దులకు చుక్కలు చూపిస్తాం అని మేము దాడి చేసే తట్టుకోలేరు అని హెచ్చరించారు. పుట్టుకతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలలో ఉన్నవారిని తెలంగాణ పేరుతో పార్టీలో చేర్చుకుని వాళ్ల బతుకులు ఆగం చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ లనుంచి పెద్ద ఎత్తున వలసలు ఉంటాయని అన్నారు. మీడియా దాడులు మానుకోవాలి అనిలేని పక్షంలోతిరిగిదాడులు చేస్తామని హెచ్చరించారు.

## జైలు నుంచి ఖైదీ పరార్ వెంకటాచలంలో కేసు నమోదు

**జూలై17,వెంకటాచలం (నెల్లూరు):** నెల్లూరు సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ మంగళవారం సాయింత్రం జైలు అధికారుల కల్లు కప్పి పరారైనాడు. దీంతో విషయం తెలుసుకున్న జైలు అధికారులు వెంకటాచలం పోలీస్ స్టేషన్లో ఖైదీ పరారైన విషయంపై ఫిర్యాదు చేశారు. వివరాలు సంఘం మండలం గాంధీ జన సంఘానికి చెందిన ఇండ్ల సురేష్ నెల్లూరు సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. జైలు నుంచి ఖైదీ పరార్ వెంకటాచలంలో కేసు నమోదు జైలు నుండి పరారు కావడంతో ఐదు సంవత్సరాల నుండి జైలు వద్ద ఉన్న గేదలకు మేత పని చేస్తూ ఐదు సంవత్సరాలు నమ్మకంగా జైలు వద్దనే ఉన్నాడు. మంగళవారం సాయింత్రం జైలు నుండి పరారు కావడంతో అటు జైలు అధికారులు ఇటు వెంకటాచలం పోలీసులు పరారైన ఖైదీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఖైదీ ఆచూకి లబ్యం కాలేదు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బండి సంజయ్ కి సిట్ నోటీసులు



**జూలై17,తెలంగాణలో ఇటీవల** వెలుగులోకి వచ్చిన ఫోన్ ట్యాపింగ్ స్కాంలో సిట్ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. అమెరికా నుంచి మాజీ ఇంటెలిజెన్స్ అధికారి ప్రభాకర్ రావు తిరిగిరాగానే, ఈ కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయి. దాంతో విచారణ మరింత వేగం పుంజుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు సిట్ నోటీసులుఈ దర్యాప్తులో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆయనను వ్యక్తిగతంగా హాజరై వాంగ్మూలం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు జూలై 24న హాజరయ్యేందుకు బండి సంజయ్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వద్ద ఆయనను విచారించే అవకాశం ఉంది. బండి సంజయ్ వాదనలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్‌తో పాటు కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారని బండి సంజయ్ ఇప్పటికే ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసే సమయంలో తనపై ప్రభుత్వం అన్యాయంగా నిఘా పెట్టిందని చెబుతూ, దీనివల్ల బీజేపీ పలు నియోజకవర్గాల్లో రాజకీయంగా నష్టపోయిందని అన్నారు. సీబీఐ దర్యాప్తు డిమాండ్ ఈ కేసులో పూర్తి న్యాయం కోసం బండి సంజయ్ సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలోనూ ఈ కేసు తీవ్ర చర్చకు దారితీసేలా మారుతోంది. దర్యాప్తుపై ఉత్కంఠ బండి సంజయ్ ఇచ్చే వాంగ్మూలం ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు కుట్రలు బయట పడే అవకాశం ఉంది. ఆయన దర్యాప్తుకు ఎలా స్పందిస్తారు? ఇంకా ఏవైనా కొత్త నిజాలు వెలుగులోకి వస్తాయా అన్న అంశంపై అందరిలో ఆసక్తి నెలకొంది.

## బందరును ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతాం : మంత్రి కొల్లు రవీంద్ర

**జూలై17,విజయవాడ:** మచిలీపట్నం నియోజకవర్గంలో చదువుకున్న యువతీ యువకులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులు లేకుండా రూపుమాపుతానని, ఎక్సైజ్ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు బుధవారం ఉదయం నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాల అభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమానికి మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి వివిధ కంపెనీల స్టాళ్లను పరిశీలించారు. నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాలు అనంతరం ఏర్పాటుచేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఇందుకోసం మంత్రులతో ఏర్పాటుచేసిన సబ్ కమిటీలో తాను కూడా సభ్యులుగా ఉన్నానని, ప్రతి మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత తాము నైపుణ్యాల అభివృద్ధి ఏ విధంగా చేయాలి, ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలి అనే అంశాల పైన చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 1994లో ఒక విజన్ డాక్యుమెంట్ 2020 తయారుచేసి కంప్యూటర్ సాఫ్ట్వేర్ సంస్థతో అనుసంధానమై హైదరాబాదులో హైటెక్ సిటీ ని నిర్మించారన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన మనవాళ్లు ఐటి నిపుణులుగా ఉన్నారన్నారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి 201419 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు. ఇకపై మచిలీపట్నం నియోజకవర్గంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని నిరుద్యోగ యువతీ యువకులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్న ఉద్యోగాలు లేదా వ్యాపారాలని మానుకోకుండా అందులో చేరి మెలకువలు నేర్చుకుని పెద్ద అవకాశాలు పొందాలన్నారు. నేడు ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఆహారానికి



సంబంధించిన ఆర్డర్ పెట్టుకోవాలంటే స్విగ్గి ని ఆశ్రయిస్తున్నారని, దాని రూపకర్త మన ఉయ్యూరు నివాసి హర్ష అందరికి స్ఫూర్తిదాయక మన్నారు. నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, ముఖ్యమంత్రి పిలుపు మేరకు మైక్రోసాఫ్ట్ సంస్థ క్వాంటం లేబరేటరీ నెలకొల్పేందుకు ముందుకు వచ్చిందన్నారు. మచిలీపట్నం నగరాన్ని ఒక ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు 2026 జూన్డిసెంబర్ నాటికి మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం పూర్తయి రవాణా రాకపోకలు మొదలవుతాయన్నారు. ఓడరేవు అనుబంధంగా పలు ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. యువత ఖాళీగా ఉండి సమయం వృధా చేయరాదని తెలియజేశారు. గోవా షిప్పింగ్ కంపెనీ వారు ఓడల నిర్మాణానికి స్థలం కావాలని కోరుతూ ముఖ్యమంత్రితో ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చారన్నారు. తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. సింహాద్రి టిఎంటి, వైజాగ్ వారు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి 1000 ఎకరాల స్థలం కావాలని కోరారన్నారు. ఆంధ్ర జాతీయ మచిలీపట్నం ఓడరేవు, మంగినపూడి బీచ్, జాతీయ రహదారులు, విమానాశ్రయం వంటి పలు రకాల సదుపాయాలు ఉన్నందున రానున్న రోజుల్లో మచిలీపట్నానికి మంచి భవిష్యత్తు రాబోతుందన్నారు. అక్టోబర్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర జాతీయ కళాశాలకు వచ్చారని సమయంలో సమీపంలో చెత్తాచెదారాలను తొలగించి చెత్త లేకుండా చేయాలని సూచించారన్నారు. రానున్న అక్టోబర్ 2 తేదీ నాటికి ఈ ప్రాంతంలో చెత్తాచెదారం లేకుండా తొలగించి మంచి పార్కు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కళాశాలకు పూర్వవైభవం రాబోతోందని, ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు రీసెర్చ్ సెంటర్ ను నెలకొల్పేందుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఒక చిన్న ఆలోచన చాలా మార్పులకు నాంది పలుకుతుందన్నారు. మంగినపూడి బీచ్ ఉత్సవం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయని ప్రపంచానికి తెలిసిందన్నారు పర్యాటక రంగ అభివృద్ధికి ఒక సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారుచేసి స్వదేశీ దర్శన్ నిధులు పొందుట కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. గనుల శాఖలో కూడా చాలా పరిశోధన అవకాశాలు ఉన్నాయని, ఒక క్రిటికల్ మినరల్ పార్క్ మచిలీపట్నంలో ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఖనిజాలను ప్రాసెస్ చేసి విదేశాలకు పంపడం, విదేశాల నుండి ముడి సరుకులు తెప్పించడం వంటి ప్రక్రియను 20నుంచి 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్నామని తద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయన్నారు.

## రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికలకు సర్వం సిద్ధం




గుంతకల్లు రైల్వే : రానున్న రెండేళ్ల కాలవ్యవధికిగాను దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ పాలక మండలికి ఈ నెల 18న శుక్రవారం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల ప్రక్రియను స్థానిక రైల్వే ఇన్స్ స్టిట్యూట్లో నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు దాదాపు 30మందిని సిబ్బందిని నియమించారు. పోలింగ్ను ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తుండగా కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం 5గంటలకు ప్రారంభించి తుది ఫలితాలు వెలువడే వరకు ఏకధాటిగా కొనసాగుతుందన్నారు. రైల్వే ఇన్స్టిట్యూట్లో మొత్తం 943 మంది సభ్యులు ఉండగా, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి వంటి కీలక పదవులతో పాటు అకౌంట్స్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, ఇంజనీరింగ్, పర్సనల్ విభాగాల కు కలిపి ఒకటి, కమర్షియల్, ఆర్పిఎఫ్, స్టోర్స్ లకు1, ఎలక్ట్రికల్, ఎస్అండ్ టి1, విభాగానికి రెండు చొప్పున మొత్తం ఆరుగురు కమిటీ మెంబర్ పోస్టులను సభ్యులు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నుకున్నారు. రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికలకు సర్వం సిద్ధం రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికలకు సర్వం సిద్ధం ఉనికిని కాపాడుకునేందుకు కార్యదర్శి పదవికి రెండు, సంయుక్త కార్యదర్శి పదవికి మూడు, కోశాధికారి పదవికి ఇద్దరు అభ్యర్థులు చొప్పున పోటీచేస్తుండగా, విభాగాల వారిగా కమిటీ మెంబర్ పోస్టులకు మరో 13 మంది ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్మిక సంఘం నుంచి 9మంది, రైల్వే మద్దూర్ యూనియన్ నుండి మరో 9మందితో పాటు మరో ఇద్దరు ఔత్సాహికులు తమ తమ అదృష్టాన్ని పరిరక్షించుకోనున్నారు. రెండు కార్మిక సంఘాలు కూడా తమ తమ ఉనికిని కాపాడుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాయి. ఏప్యానెల్కు కూడా సంపూర్ణ మెజారిటీ రావడం కష్టమేనని, ఈ దఫా కూడా మిశ్రమ ఫలితాలు వెలువడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. గుంతకల్ రైల్వే స్టేషన్ చరిత్ర ఏంటి? గుంతకల్ జంక్షన్ రైల్వే స్టేషన్ కు భారతీయ రైల్వే చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ స్టేషన్ ప్రధానంగా దక్షిణ భారత రైల్వేలోని ముఖ్యమైన జంక్షన్లలో ఒకటి.

## మహారాష్ట్రలో విలీనం కానున్న 14 తెలంగాణ గ్రామాలు!

**జూలై17,తెలంగాణ రాష్ట్రంలోని** ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో ఉన్న 14 గ్రామాలపై మహారాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ గ్రామాలను తమ రాష్ట్రంలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ బవన్కులే ప్రకటించారు. ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న రజురా, జివాటి తాలూకాల పరిధిలో ఉండే గ్రామాల ప్రజలు గత కొంతకాలంగా మహారాష్ట్రలో విలీనాన్ని కోరుతూ వినతులు చేస్తున్నారని చెప్పారు. జమాబందీ రికార్డులు లీటీకు అనుకూలంగా ఉన్నాయని వివరాలు మహారాష్ట్ర మంత్రి ప్రకారం, ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన 14 గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులు (జమాబందీ) కూడా మహారాష్ట్ర రాష్ట్రానికి అనుకూలంగా ఉన్నట్లు తేలిందని తెలిపారు. ఈ ఆధారాలతో పాటు గ్రామ ప్రజలను పరిగణనలోకి తీసుకొని వీటిని చంద్రపూర్ జిల్లాలో కలిపేందుకు చర్యలు ప్రారంభించామని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రాథమికంగా కొన్ని ప్రక్రియలు ప్రారంభమైనట్లు మంత్రిబవన్కులే పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వ స్పందన కోసం ఉత్కంఠ ఈపరిణామాలనేపథ్యంలోతెలంగాణ ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందన్నది ఆసక్తిగా మారింది. రాష్ట్ర సమగ్రతకు భంగం కలిగించేలా మహారాష్ట్ర తీసుకుంటున్న ఈ చర్యపై అధికారిక స్థాయిలో ఇంకా తెలంగాణ ప్రభుత్వ ప్రతిస్పందన రాలేదు. ప్రాంతీయత, భౌగోళిక సరిహద్దులు, ప్రజల అభిప్రాయాలు వంటి అంశాలను జరపాల్సి న అవసరం ఉంది.

## రాష్ట్రంలో పెట్టుబడులకు కోల్ ఇండియా సిద్ధం - కిషన్ రెడ్డి




**జూలై17,తెలంగాణ రాష్ట్రంలో** పునరుత్పాదక విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసి, రాష్ట్రంలో రూ. 10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు కోల్ ఇండియా మరియు ఎన్ఎల్సీ ఇండియా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థలు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేందుకు ఆసక్తిగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సౌర, పవన్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నట్లు, సౌర విద్యుత్, పవన్ విద్యుత్ ఉత్పత్తికి అనువైన ప్రాజెక్టులకు రాష్ట్రంలో అవకాశాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేయడానికి కోల్ ఇండియా, ఎన్ఎల్సీ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయని తెలిపారు. పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తిని పెంపొందించేందుకు అవసరమైన భూములు, అనుమతులు మొదలైన వాటిపై రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందించాలని అభిప్రాయపడ్డారు. ఎనర్జీ స్టోరేజ్ రంగంలోనూ పెట్టుబడులు విద్యుత్ నిల్వ సామర్థ్యం కూడా కీలకం కావడంతో, ఈ సంస్థలు పంప్డ్ స్టోరేజ్ మరియు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ రంగాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని యోచిస్తున్నాయి. ఇది రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం స్థిరమైన సరఫరాను అందించడంలో ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే, ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి ఉపాధి అవకాశాలు, పరిశ్రమల వృద్ధికి దోహదం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## కేటీఆర్, కవితపై సీఐడీకి టి.సి.ఎ ఫిర్యాదు



**జూలై17,తెలంగాణ క్రికెట్** అసోసియేషన్ బాంబ్ పేల్చింది. మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై నేరపూరిత ఆరోపణలు చేస్తూ సీఐడీకి ఫిర్యాదు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరుగుతున్న అక్రమాలకు వీరి మద్దతు ఉందని ఆరోపించింది. ఇటీవల జరిగిన ఎన్నికల వెనుక రాజకీయ నేతల హస్తం ఉందని ఆరోపిస్తూ, కేటీఆర్, కవితలతో పాటు జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్‌లపై కూడా ఫిర్యాదు చేసింది. ఎన్నికల గెలుపు వెనుక రాజకీయ నేతల పా? ఫిర్యాదు ప్రకారం, అధ్యక్షుడిగా జగన్మోహనరావు ఎన్నిక కావడంలో ఈ నేతల పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల సమయంలో వివిధ ముద్రలు వేసే విధంగా రాజకీయ నాయకులు వ్యవహరించారని, వారి సూచనల మేరకే కొన్ని అభ్యర్థులు పోటీ చేయలేదన్నది ఆరోపణల సారాంశం. గెలుపు అనంతరం జగన్మోహనరావు, తన విజయం కేటీఆర్, కవిత, హరీశ్ రావులకు అంకితమిచ్చిన విధానం గమనించదగ్గదని పేర్కొంది. సీఐడీ విచారణతో అంచనాలు పెరుగుతున్న వాతావరణం దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ దర్యాప్తు ప్రారంభిస్తే, రాజకీయ నాయకులు క్రికెట్ పరిపాలనలో ఎంతవరకు జోక్యం చేసుకున్నారనే అంశంపై స్పష్టత రావొచ్చని ఆశిస్తున్నారు. ఇదంతా ఒక క్రీడా సంస్థ ఎన్నికల నేపథ్యంలో రాజకీయం పుణికిపుచ్చుకుంటుందా? లేక శుద్ధ పరిపాలన కోసమేనా అనే దానిపై త్వరలోనే దర్యాప్తు వెలుగులోకి తేనుంది. ఇప్పటివరకు రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా ఉన్న పేర్లపై వచ్చిన ఈ ఆరోపణలు కలకలం రేపే అవకాశముంది. 2021 డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ శాసన మండలికి ద్వైవార్షిక ఎన్నికల్లో నిజామాబాద్ చేశారు.

## దేశంలో 60% సంపద 10% మంది వద్దే ఉంది



**జూలై17,హుస్నాబాద్ రూరల్:** దేశంలో పెట్టుబడిదారులకు మద్దతుగా పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు అన్నారు. బుధవారం భారతకమ్యూనిస్టు పార్టీ సిద్దిపేట జిల్లా నాలుగవ మహాసభలు పట్టణంలోని కెజెఆర్ గార్డెన్లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లెచెట్టు చౌరస్తా మీదుగా కెజెఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో 60శాతం సంపద కేవలం పదిశాతం మంది వద్దనే ఉందని వేలకోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించే వాళ్లు బిజెపి దృష్టిలో దేశభక్తులు, సామాన్యుల హక్కుల సాధన కోసం తుపాకులు పట్టుకుని అడవుల్లోకి వెళ్ళిన వాళ్లు దేశద్రోహుల్లా కనబడుతున్నారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలో ఒక్కసీటుతో పొత్తులు ఉండవని స్పష్టం ఇక రాష్ట్రంలో పొత్తుల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల నుండి ఇక పొత్తుల విషయంలో ఒక్కసీటుతో పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. ఇది కావాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసిలుగా తమ పార్టీకి చెందిన కార్యకర్తలే గెలిచి తమ బలమేంటో పాలకులకు చూపించాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చిన నుండి రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని సామాన్యుల హక్కుల సాధన కోసం తుపాకులు పట్టుకుని అడవుల్లోకి ఉన్న మావోయిస్టులను ఆపరేషన్ ఖగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం హత్యలు చేస్తున్నారని మండి పడ్డారు. 2026 వరకు మావోస్టులను అంతం చేస్తామని చెబుతున్న అమిత్, బిజెపి ప్రభుత్వాలు మావోయిస్టులను, కమ్యూనిస్టులను అంతం చేయాలంటే వాళ్ల బాబులు దిగి వచ్చినా సాధ్యం కాదన్నారు. కమ్యూనిజం లేకుంటే మనిషి మనుగడ లేదని స్పష్టం చేశారు. దేశంలో పాలక ప్రభుత్వాలు పెట్టుబడి, పెత్తందారులకు అనుగుణంగా చట్టాలు తయారు చేస్తూ వారిని పెంచి పోషిస్తున్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడే వాళ్ల తిండి లేకుండా అడవుల్లో చస్తుంటే దేశ సంపదను రాజకీయ నాయకుల ముసుగులో దోచుకొని జనవాసాల్లో దర్జాగా తిరుగుతున్నారన్నారు. కేంద్రంలో పాలన సాగిస్తున్న నాయ కులు పాలకులా లేక రాక్షసులా అర్థం కావడం లేదని సిపిఐ పాలకులదే అన్నారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD

# బ్రిటన్ రాజుకు పుస్తకం కానుకగా ఇచ్చిన బీసీసీఐ ఉపాధ్యక్షుడు



**బీసీసీఐ, జూలై 17 :** బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఇప్పుడు సోషల్ మీడి యాలో హాట్‌టాపిక్. ఆయన ఇటీవల బ్రిటన్ రాజు చార్లెస్ 3కి ఒక పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. అయితే ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. నెటిజన్లు విపరీతంగా స్పందిస్తున్నారు. ఇంగ్లాండ్ పర్యటనలో భారత క్రికెట్ జట్టు పాల్గొంది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా జట్టుతోపాటు వెళ్లారు. ఈ పర్యటనలో బ్రిటన్ రాజు చార్లెస్ 3ని వారు మర్యాదపూర్వ కంగా కలిశారు. చార్లెస్‌తో ఫోటోలు కూడా తీసుకున్నారు. చార్లెస్‌కు ప్రత్యేకమైన బహుమతి ఈ సందర్భంగా రాజీవ్ శుక్లా రచించిన పుస్తకాన్ని అందించారు. పేరు: స్కార్స్ ఆఫ్ 1947: రియల్ పార్టీషన్ స్టోరీస్. దేశ విభజన కాలంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఇది తయారైంది. బ్రిటన్ రాజు చార్లెస్ 3 ఈ పుస్తకంపై ఆసక్తి చూపించారని శుక్లా తెలిపారు. ఇది తన ఎక్స్ (మాజీ ట్విట్టర్) ఖాతా లో పోస్ట్ చేశారు. వైరల్ అయిన ఫోటో.. వినూత్న స్పందనలు రాజీవ్ శుక్లా చార్లెస్‌కు పుస్తకాన్ని అందిస్తున్న ఫోటో వైరల్ అయింది. నెటిజన్లు విభిన్నంగా స్పందిస్తున్నారు. కోహినూర్ వజ్రం తిరిగి తెచ్చావా?" అంటూ కొందరు ప్రశ్నించారు. మరికొందరు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. బ్రిటీషర్లు మిగిల్చిన గాయాల పుస్తకాన్ని వాళ్ల రాజుకే ఇచ్చినట్టు ఉందే" అన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఆండ్రీ రస్సెల్

**జూలై 17 :** వెస్టిండీస్‌కు కీలకంగా నిలిచిన ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెబుతున్నాడు. 37 ఏళ్ల రస్సెల్ తన స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్ చివరి రెండు మ్యాచ్‌లు ఆడి రిటైర్మెంట్ ప్రకటించాడు. జమైకాలోని సబీనా పార్క్‌లో ఇవే అతని చివరి మ్యాచ్‌లు కావడం విశేషం."విండీస్ తరపున ఆడటం నా గర్వకారణం. చిన్నప్పటి నుంచి ఇది నా కల. మైదానంలో నన్ను చూసిన ప్రతి యువ ఆటగాడికి నేను ప్రేరణగా ఉండాలనుకుంటాను" అని రస్సెల్ భావోద్వేగంగా తెలిపాడు. కుటుంబం ముందు, స్వస్థలంలో ఆడే అవకాశం అందుకే ప్రత్యే కమని ఆయన అభిప్రాయపడ్డాడు. రికార్డులతో నిండిన కెరీర్ రస్సెల్ 2019 నుంచి విండీస్ తరపున ప్రధానంగా టీ20ల్లో ఆడాడు. మొత్తం 84 టీ20ల్లో పాల్గొని 1,078 పరుగులు చేశాడు. వాటిలో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 61 వికెట్లు తీసి మెరుగు ప్రదర్శన ఇచ్చాడు. వన్డేల్లోనూ రస్సెల్ తనదైన ముద్ర వేశాడు. 56 మ్యాచ్‌ల్లో 1,034 పరుగులు చేసి, 70 వికెట్లు పడగొట్టాడు. టెస్ట్ మాత్రం కేవలం ఒక్కదాంట్లో మాత్రమే ప్రాతినిధ్యం వహించాడు. లీగ్‌లలో రసరసలేని రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు వివిధ టీ20 లీగ్‌లలో రస్సెల్ జోరుగా ఆడాడు. మొత్తం 561 టీ20 మ్యాచ్‌లలో 9,316 పరుగులు, 485 వికెట్లు తీసి అరుదైన రికార్డు నెలకొల్పాడు. బ్యాటింగ్‌లో అతని స్ట్రైక్ రేట్ 168గా ఉండటం విశేషం. అలాగే 2 సెంచరీలు, 33 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. క్రికెట్‌



కు కృతజ్ఞతతో వీడ్కోలు ఆండ్రీ రస్సెల్ ఆటతోపాటు అభిమాన హృదయాల్లో కూడా చెరగని ముద్ర వేసాడు. తన ప్రదర్శనలతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించాడు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి గుడ్‌బై చెప్పినా, లీగ్‌ల్లో మాత్రం ఇంకా చెలరేగే అవకాశం ఉంది.

## వరుణుడి ఛత్రంలోపుష్పపల్లకిలో పరమాత్ముడు

**తిరుమల, జూలై 17 :** ఆణివార ఆస్థానంరోజు వరుణదేవుడు పలకరింపుతో భారీ వర్షంలో పరమాత్ముడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు పుష్పపల్లని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. ఆద్యంతం పుష్పపల్లకిసేవ మొదలైనప్పటి నుండి ముగిసేవరకు వర్షం కురవడం విశేషం. సాక్షాత్తు భగవంతుడు వేసవి తాపం నుండి సేదదీరినట్లు వర్షం కురవడం భక్తులను పులకింపజేసింది. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి పూలంటే మహాప్రీతి. అందుకే ప్రతి గురువారం మధ్యాహ్నం మూలవిరాట్టుకు పూలంగిసేవ వైభవంగా నిర్వహిస్తారు. మహిళా భక్తులు ఇప్పుడు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరునికి ఆణివార ఆస్థానం రోజు సాయంత్రం పుష్ప ప్రియుడు మలయప్పస్వామి శ్రీదేవిభూదేవు లతో కలసి పుష్పపల్లకిపై ఊరేగాడు. తిరుమల గిరుల్లో పుష్పాలు అన్నీ శ్రీవారిపసేవకే. అందుకే ఇక్కడ ఆలయంలోనికి వెళ్ళేసమయంలో మహిళా భక్తులు ఎవరూ పుష్పాలు ధరించరు. సువాసనలు వెదజల్లే పుష్పపల్లకి ని వాహనంగా చేసుకుని భగవంతుడు ఆపదమొక్కులవాడు భక్తులను ముగ్ధమనోహరుల్ని చేశాడు. వాహనమండపం వద్ద నుండి సాయంత్రం 6 గంటలకు జోరువానలోనే మొదలైన పుష్పపల్లకి జరిగింది.



# అమెరికాలోని అలాస్కాలో భూకంపం

**అమెరికాలో, జూలై 17 :** అమెరికాలోని అలాస్కా తీరంలో బుధవారం ఉదయం ప్రకృతి సృష్టించిన ప్రకంపనలు హఠాత్తుగా ఆ ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. రిక్టర్ స్కేలుపై 7.3 తీవ్రతతో భూకంపం సంభవించిందని అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం మధ్యాహ్నం 12:37 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. కేంద్ర బిందువు సాండ్ పాయింట్‌కు దక్షిణంగా 87 కిలోమీటర్ల దూరంలో ఉందని పేర్కొంది. ఇది భూకంప కేంద్రంగా నమోదైన లోతు 20.1 కిలోమీటర్లు. ఈ ప్రకంపనలు సమీప ప్రాంతాలనూ గట్టిగా కుదిపేశాయి. సునామీ ప్రమాదానికి అధికారులు అలర్ట్ భూకంపం తర్వాత వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. దక్షిణ అలాస్కా, అలాస్కా ద్వీపకల్ప ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. జాతీయ సునామీ హెచ్చరిక కేంద్రం ప్రకారం, సముద్రంలో పెరుగుతున్న అలలతో తీరప్రాంతాల్లో ప్రమాదం పొంచి ఉందని తెలిపింది. సునామీ హెచ్చరికలు కెన్నెడీ ఎంట్రన్స్ (హోమర్‌కు 40 మైళ్ల దక్షిణంగా) నుండి యూనిమాక్ పాస్ (ఉనలస్కాకు 80 మైళ్ల వాయువుకి) వరకు ఇచ్చారు. పసిఫిక్ తీరప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. 1964 భూకంపం జ్ఞాపకం తిరిగొచ్చిన ఉదంతం ఈ ఘటన 1964లో అలాస్కాలో సంభవించిన భయంకరమైన భూకంపాన్ని గుర్తుకు తెచ్చింది. అప్పట్లో 9.2 తీవ్రతతో వచ్చిన భూకంపం ఆంకరేజ్ నగరాన్ని పూర్తిగా ధ్వంసం చేసింది. దానివల్ల ఏర్పడిన సునామీ హవాయి దాకా ముంచెత్తింది. దాని ధాటికి 250 మంది పైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం అలాస్కాలోని ప్రజలను అధికారులు హెచ్చరిస్తున్నారు. తీరప్రాంతాలవైపు రా వద్దని, అధికారుల సూచనలు పాటించాలని కోరుతున్నారు.



# బెంగళూరు తొక్కిసలాట.. ప్రభుత్వ రిపోర్ట్ బయటపెట్టిన హైకోర్టు

**2025 జూన్ 4వ** తేదీన బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన ఐపీఎల్ చరిత్రలో ఎన్నడూ మర్చిపోలేని దుర్ఘటనగా నిలిచింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకున్న ఆనందంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ ర్యాలీ అనూహ్యంగా ప్రాణాలు తీసే ఘటనగా మారింది. కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పోలీసుల అనుమతి లేకుండా ఆర్సీబీ ప్రజలను ఆహ్వానించడమే ఈ ఘటనకు ప్రధాన కారణమని ఆరోపించింది. నివేదిక ప్రకారం, ఆర్సీబీ జూన్ 4 ఉదయం 7:01 గంటలకు సోషల్ మీడియాలో ఉచిత ప్రవేశంతో విధాన సౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు జరిగే విజయోత్సవ పరేడ్ లో పాల్గొనాలంటూ ఆహ్వానం పోస్ట్ చేసింది. ఉదయం 8:55 గంటలకు ఆర్సీబీ అధికారిక ఖాతాలో విరాట్ కోహ్లీ వీడియో కూడా పోస్ట్ అయింది. ఇందులో ఆయన బెంగళూరు ప్రజలతో కలిసి విజయాన్ని జరుపుకోవాలని అభిమానులను ఆహ్వానించాడు. ఈ పోస్ట్‌లను 44 లక్షల మంది వీక్షించారు. దీంతో 23 లక్షల మంది అభిమానులు స్టేడియం వద్ద గుమిగూడారు. వెంటనే స్పందించి స్టేడియం సామర్థ్యం కేవలం 35,000 మాత్రమే కావడంతో, గేట్ నంబర్లు 1, 2, 21 వద్ద అభిమానులు గేట్లను బద్దలు కొట్టడం వల్ల తొక్కిసలాట జరిగింది. స్టేడియం సమీపంలోని ఒక డ్రైన్‌పై ఉంచిన తాత్కాలిక స్లాబ్ జనం బరువుకు తాళలేక కూలిపోవడం కూడా ఈ ఘటనకు కారణమైందని నివేదిక తెలిపింది. ఆర్సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ), ఈవెంట్ నిర్వాహకులైన డీఎన్ఏ ఎంటర్‌టైన్ మెంట్ సంస్థలు గేట్ నిర్వహణ, అభిమానుల నియంత్రణలో విఫలమైనట్లు నివేదిక పేర్కొంది. పోలీసులు వెంటనే స్పందించి గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య గాయపడినవారి ఆరోగ్య పరిస్థితిని విచారించడానికి ఆసుపత్రులను సందర్శించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తుకు ఆదేశించగా, బెంగళూ రు పోలీస్ కమిషనర్ బి. దయానంద సహా పలువురు అధికారులను సస్పెండ్ చేశారు.



## నేడు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

**ఏపీలోని రాయలసీమ ప్రాంతంలో ఈ రోజు (జూలై 17)** మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. తిరుపతి మినహా అన్ని జిల్లాల్లో వర్ష



పాతం అధికంగా ఉండే అవకాశముందని పేర్కొంది. వానకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉత్తరాంధ్రలో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది. తేమతో నిండిన వాయుగుండం ప్రభావంతో తూర్పు తీర ప్రాంతాలు వర్షాలకు అవకాశం కలిగిస్తున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. సముద్రతీర ప్రాంతాల్లో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇచ్చాయి. తెలంగాణలో నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ముంచెత్తే వానలు తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.


# డిజిటల్ స్క్రీన్ ల ద్వారా శ్రీవాణి టికెట్ల సమాచారం

**తిరుమల, జూలై 17 :** తిరుమలలో ఆఫ్లైన్లోరోజువారీగా జారీచేసే శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్ల సమాచారాన్ని డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలిసేలా చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే నూతన కేంద్రంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటుచేయాలని చెప్పారు. ఈ కౌంటర్ల వద్ద ఉదయం నుండి భక్తులు వేచి ఉంటారు కావున ఇబ్బంది పడకుండా టీ, కాఫీ, పాలు, తాగునీరు, అల్పాహారం పంపిణీ చేయాలని సూచించారు తిరుమలలో శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే నూతన కార్యాలయం కౌంటర్లను బుధవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులతో కలసి తనిఖీ చేశారు. ఇక్కడ అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 22వతేదీ నుండి ఈ కౌంటర్లు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. అక్కడ నుండి ఏఎన్సి, హెచ్విసి విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో సిపిఆర్ ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, డిఇ చంద్రశేఖర్, సుబ్రమణ్యం, ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.



# వెస్టిండీస్ క్రికెట్ బోర్డుపై బ్రియాన్ లారా తీవ్ర ఆగ్రహం

**వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా,** వెస్టిండీస్ క్రికెట్ బోర్డు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 29 ఏళ్ల వయసులోనే నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం, ఈ బోర్డు పాలన వైఫల్యానికి నిదర్శనమని లారా అన్నారు. అతని ప్రకటన వెస్టిండీస్ క్రికెట్‌కు ఒక హెచ్చరికగా మారిందని, ఈ పరిస్థితికి కారణమైన బోర్డు తక్షణమే మారాలని ఆయన స్పష్టం చేశారు. లారా పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, నేటి ఆటగాళ్లు తమ భవిష్యత్తు, ఆర్థిక భద్రత కోసం స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. కానీ, నికోలస్ పూరన్ లాంటి యువ, ధీటైన ఆటగాడు అంత తొందరగా రిటైర్ అవుతాడంటే, అది వ్యవస్థలో లోపం ఉన్నదనే సంకేతం,"అని వ్యాఖ్యానించారు. ప్రతిభ కలిగిన ఆటగాళ్లను దేశం కోసం ఆడేలా చేయడంలో దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు. ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు లను చూసైనా నేర్చుకోవాలని అన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఐదు, ఆరు లీగ్ లు ఉన్నాయని ఇవి తమ ఆటగాళ్లకు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లిస్తున్నాయని చెప్పారు. ఆటగాళ్లు జాతీయ జట్టులో కొనసాగేందుకు విండీస్ క్రికెట్ బోర్డు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తమ కుటుంబాల కోసమే క్రికెటర్లు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా బోర్డు మేల్కొనాలని హితవు పలికారు. నికోలస్ పూరన్ రిటైర్మెంట్ వెస్టిండీస్ క్రికెట్‌కు బిగ్ అలారమ్. బ్రియాన్ లారా చేసిన విమర్శలు బోర్డుకు ఓ క్లియర్ వార్నింగ్. సీడబ్ల్యూఐ బోర్డు తక్షణమే మారని పక్షంలో, వెస్టిండీస్ క్రికెట్ మరింత దిగజారే ప్రమాదం ఉంది. ఇప్పుడు నిబద్ధత, వ్యూహాలు, మార్గదర్శకత అవసరం.





# ఇరాక్‌లో షాపింగ్ మాల్ అగ్నిప్రమాదం.. 50 మంది మృతి

**ఇరాక్‌లో**ని ఆల్‌కుట్ నగరంలో జరిగిన భారీ అగ్నిప్రమాదం ఒక విషాద ఘటనగా నిలిచింది. ఈ దుర్ఘటనలో ఐదంతస్థుల షాపింగ్ మాల్ మంటల్లో కాలిపోయింది, దీని ఫలితంగా 50 మంది మృతి చెందారు, వీరిలో ఎక్కువ మంది పిల్లలే ఉన్నారు. ఈ ఘటన గురించి తెలిసిన వారందరూ షాక్‌కు గురయ్యారు, మరియు ఈ విషాదం ఇరాక్ సమాజంలో తీవ్రమైన ఆందోళనను రేకెత్తించింది. అధికారులు ఈ దుర్ఘటనకు కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు, మరియు 48 గంటల్లో వివరణాత్మక నివేదికను విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించి భవన యజమాని మరియు మాల్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయబడ్డాయి. ఆల్‌కుట్ నగరంలోని ఒక బిజీగా ఉండే వాణిజ్య కేంద్రం ఈ షాపింగ్ మాల్ ఆల్‌కుట్ నగరంలోని ఒక బిజీగా ఉండే వాణిజ్య కేంద్రంలో ఉంది, ఇక్కడ ప్రతిరోజూ వందలాది మంది సందర్శకులు వస్తుంటారు. ప్రమాదం సంభవించిన సమయంలో, మాల్‌లో అనేక కుటుంబాలు, పిల్లలు, మరియు షాపింగ్‌కు వచ్చిన వ్యక్తులు ఉన్నారని సమాచారం. అగ్నిప్రమాదం వేగంగా వ్యాపించడంతో, లోపల ఉన్నవారు బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంటలు మరియు దట్టమైన పొగతో కూడిన వాతావరణం వల్ల చాలా మంది శ్వాసకోశ సమస్యలను ఎదుర్కొన్నారు, ఇది మరణాల సంఖ్యను మరింత పెంచింది. గాయపడినవారికి చికిత్స అగ్నిమాపక సిబ్బంది మరియు రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను ఆర్పేందుకు మరియు చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు శతవిధాలా ప్రయత్నించాయి. అయినప్పటికీ, మంటల తీవ్రత మరియు భవన నిర్మాణం యొక్క సంక్లిష్టత వల్ల రెస్క్యూ ఆపరేషన్‌లు సవాలుగా మారాయి. స్థానిక ఆసుపత్రులు గాయపడినవారిని చికిత్స చేయడానికి అత్యవసర స్థితిని ప్రకటించాయి, మరియు వైద్య సిబ్బంది రోజువారీ పనులను విడిచిపెట్టి బాధితులకు సహాయం అందించారు. దుర్ఘటనకు కారణం తెలియదు ఈ దుర్ఘటనకు కారణం ఇంకా స్పష్టంగా తెలియనప్పటికీ, ప్రాథమిక నివేదికల ప్రకారం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా అగ్ని భద్రతా నిబంధనల ఉల్లంఘన కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. భవనంలో అగ్ని భద్రతా వ్యవస్థలు సరిగా పనిచేయలేదని, మరియు అత్యవసర ద్వారాలు సరిగా నిర్వహించబడలేదని కొందరు స్థానికులు ఆరోపించారు. ఈ ఆరోపణలు నిజమైతే, ఇది మాల్ నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది, ఇది ఈ దుర్ఘటనకు దారితీసింది. వాణిజ్య భవనాలలో భద్రతా తనిఖీలను కఠినతరం ఈ ఘటన ఇరాక్‌లోని ప్రజా భవనాలలో అగ్ని భద్రతా ప్రమాణాల గురించి తీవ్రమైన చర్చను రేకెత్తించింది. ప్రభుత్వం ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న షాపింగ్ మాల్స్ మరియు ఇతర వాణిజ్య భవనాలలో భద్రతా తనిఖీలను కఠినతరం చేయాలని ప్రకటించింది. అదే సమయంలో, ఈ దుర్ఘటనలో మృతిచెందినవారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, వారికి ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషాదం ఆల్‌కుట్ నగరంలోని సమాజంపై లోతైన ప్రభావం చూపింది. స్థానికులు ఈ ఘటన నుండి కోలుకోవడానికి సమయం పట్టవచ్చు, మరియు ఇటువంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా నిరోధించడానికి అవసరమైన భద్రతా చర్యలపై అందరి దృష్టి సారించబడింది.



## ఖరీదైన గ్రామం హువాజీ గ్రామం (చైనా)

**అత్యంత ధనిక గ్రామం?:** పల్లెటూళ్లు ప్రకృతి అందాలకు పట్టుగొమ్మలని నానుడి. పచ్చని చెట్లు, ఇంట్లో కోళ్లు, మేకలు, గేదెలు, చిన్న చిన్న కాలువలు, పచ్చని పొలాలు, చెమటోడ్చి కష్టపడే రైతులు పగలంతా పొలంలో కష్టపడి రాత్రికి వెన్నెల్లో నిద్రపోతారు. పల్లెటూళ్లు అంటే ఇంచు మించు ఇలాగే ఉంటాయి. కానీ ఈ గ్రామం మెట్రో సిటీలను సైతం తలదన్నే రీతిలో ఉంటుంది. హైటెక్ హంగులతో ఉండే విలాసవంతమైన ఇళ్లు, పెద్ద పెద్ద రోడ్లు, ఖరీదైన కార్లు, స్మార్ట్ సిటీలు కూడా ఈ గ్రామం కింద పనికిరావు. ఆ ఊళ్లో ఉండే ప్రతి ఒక్కరూ కోటీశ్వరులే. ప్రతి వ్యక్తి వార్షికాదాయం సుమారు ఎనభై లక్షల పైనే ఉంటుందట. చైనాలో ఉన్న ఈ పాష్ పల్లెటూరి విశేషాలు.. చైనాలోని జియాగ్యిన్ నగరానికి సమీపంలో హువాజీ అనే గ్రామం ఉంది. ప్రపంచంలోనే ఇది ధనిక గ్రామం. ఇక్కడ నివ సించే ప్రతి పాదిస్తారట. హు వాజీ గ్రామంలో ఉండే ప్రతి ఇల్లు ఎంతో విలాసవంతంగా ఉం టుంది. ప్రతి ఫ్యామిలీకి ఖరీదైన కార్లు ఉంటాయి. గ్రామం మొత్తం పచ్చదనంతో నిండి ఉం టుంది. పక్కా రోడ్లు ఉంటాయి. ఇదంతా ప్రత్యేక లోకంలా చాలా అద్భుతంగా అనిపిస్తుంది. ఇదంతా చూస్తూ తెలుగులో ఉమ్మడి వ్యవసాయంపై తీసిన సినిమా గుర్తుకొస్తోంది కదూ.. అది సినిమా.. కానీ ఇది జీవితం.

# అమెరికా మాంసాహార పాలను భారత్ ఎందుకు వ్యతిరేకిస్తోంది?

**భారత్ అమెరికా** మధ్య జరుగుతున్న వాణిజ్య ఒప్పంద చర్చలు నాన్ వెజ్ పాలకు సంబంధించిన వివాదంతో నిలిచిపోయాయి. భారతదేశ సంస్కృతి సంప్రదాయాల మీద అమెరికా చేయాలనుకుంటున్న మాంసాహార పాల దాడిని మోదీ సర్కారు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ పాలపై తమకు కొన్ని సాంస్కృతిక ఆందోళనలు ఉన్నాయని భారతదేశం వాదిస్తోంది. కాబట్టి అమెరికా డిమాండ్‌ను అంగీకరించలేమని ఖరాఖండిగా తేల్చి చెప్పింది. ఇక అమెరికా దీనిపై మొండి పట్టుబడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద పాలు ఉత్పత్తిదారుగా ఇండియా ఉన్న నేపథ్యంలో వ్యవసాయం, పాల రంగంలో అమెరికా భారతదేశంలో ఆధిపత్యాన్ని చెలాయించాలని చూస్తోంది. భారతదేశంలో వ్యవసాయం, పాల ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉన్న నేపథ్యంలో అమెరికా తన ఉత్పత్తులను ఇండియాలో దింపి దేశ ఆర్థిక వ్యవస్థను శాసించాలని ప్రయత్నాలు చేస్తోంది. సాంస్కృతిక ఆందోళనల కారణంగా.. దీనికి భారత్ గట్టిగానే బదులిస్తోంది. రైతులు నష్టపోతారంటూ భారత్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దేశంలో నెలకొన్న సాంస్కృతిక ఆందోళనల కారణంగా అమెరికా డిమాండ్‌ను అంగీకరించబోమని మోదీ సర్కారు స్పష్టంగా తేల్చి చెప్పింది. అమెరికా పాల ఉత్పత్తులు భారతదేశ సంస్కృతిని ప్రభావితం చేయకూడదని కోరుకుంటుంది. నాన్ వెజ్ మిల్క్ అంటే ఏమిటి? యుఎస్ నుండి దిగుమతి చేసుకునే పాల ఉత్పత్తులకు కఠినమైన సర్టిఫికేషన్ నిబంధనలు విధించాలని భారత్ ప్రభుత్వం కోరుతోంది. ఆ నిబంధనలో ప్రధాన షరతు ఏమిటంటే ఆ పాలు ఇచ్చిన ఆవులకు ఎప్పుడూ మాంసం, రక్తం లేదా జంతు భాగాలపై ఆధారపడిన ఆహారం ఇవ్వకూడదు. కాగా అమెరికాలో ఆవులకు మాంసం కలిగిన ఆహారాన్ని తినిపిస్తారు. అమెరికాలో ఆవులకు పందులు, చేపలు, కోళ్లు, గుర్రాలు, పిల్లి లేదా కుక్క భాగాలను కూడా ఆవులకు తినిపిస్తున్నారు. కొవ్వు పెరగడానికి ప్రోటీన్, కొవ్వు కోసం వాటికి జంతువుల రక్తం కూడా ఇవ్వబడుతుందని తెలుస్తోంది. దీని అర్థం ఆవులకు ఇచ్చే ఆహారంలో తరచుగా జంతువుల అవశేషాలు ఉంటాయి. పూజా కార్యక్రమాల్లో పాలు, నెయ్యి ముఖ్యమైన పాత్ర భారతదేశం ఎందుకు దీనిని వ్యతిరేకిస్తోంది: ప్రపంచంలోనే అతిపెద్ద పాలు ఉత్పత్తిదారుగా ఇండియా ఉంది. భారతదేశంలో దాదాపు 38 శాతం మంది ప్రజలు శాకాహారులు. హిందూ మతంలో పాలు, నెయ్యి వంటి ఉత్పత్తులు పూజా కార్యక్రమాల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఒక ఆవుకు మాంసం లేదా రక్తం కలిసిన ఆహారం ఇచ్చి ఆ పాలు పూజకు ఉపయోగిస్తే దానిని పవిత్రంగా భావించరు. అందుకే మోదీ సర్కారు దీనిని నాన్ వెజ్ పాలు"గా పరిగణించి వ్యతిరేకిస్తోంది. 2023 24లో 239.30 మిలియన్ టన్నుల పాలు ఉత్పత్తి అయ్యాయి. మతపరమైన భావాలను దృష్టిలో ఉంచుకుని.. దేశంలో కర్షకుల ఆదాయానికి ఇదే ప్రధాన వనరు. భారతదేశంలో ఆవులకు ప్రధానంగా శాఖాహార ఆహారం ఇస్తారు. ఆవులు పొడి గడ్డి, పచ్చి మేత, మొక్కజొన్న, గోధుమ ధాన్యాలు తింటాయి. దీనితో పాటు వాటికి ఊకను తినిపిస్తారు. కొన్ని పెద్ద పాడి పరిశ్రమలు మతపరమైన భావాలను దృష్టిలో ఉంచుకుని విదేశీ పద్ధతులను అవలం బించడం ప్రారంభించినప్పటికీ దేశంలో మాం సాహార ఆహారం ఇప్పటికీ ఆమోదయోగ్యం కాదనే చెప్పుకోవాలి.



## అంతుచిక్కని బంగారం ధరలు.. పెరిగి మళ్లీ తగ్గుతున్నాయి




**పసిడి ధరలు అంతు చిక్కడం లేదు.** పెరిగినట్లే పెరిగి తగ్గుతున్నాయి. అలాగే ఒక్కసారిగా తగ్గుముఖం పట్టిన ధరలు మళ్లీ నింగిని తాకుతున్నాయి. గత రెండు రోజుల నుంచి తగ్గిన పసిడి ధరలు మళ్లీ ఈ రోజు పెరిగాయి. పసిడి ప్రియులు కొనాలా వద్దా అనే సందిగ్ధంలో పసిడి ధరలు ఉన్నాయి. తాజాగా బంగారం ధర లక్ష రూపాయలకు చేరువలో ఉంది. అమె రికా తీసుకుంటున్న నిర్ణయాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ మధ్య యూరోపియన్ యూనియన్, మెక్సికో నుండి దిగుమతులపై 30 శాతం సుంకం విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల తర్వాత బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. అమెరికా గ్లోబల్ వాణిజ్య సుంకాల విధానం వాణిజ్య సుంకాల విధానం వల్ల ఏర్పడిన అనిశ్చితి కార ణంగా పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడికి బంగారంను ఎంచుకుంటున్నారు. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, గేలీ డాలర్ ఇండెక్స్‌లో కొనసాగుతున్న బలహీనత, వాణిజ్య సంబంధిత సంఘటనల కారణంగా, రాబోయే వారంలో బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. గురువారం బంగారం ధరలు ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 5 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.9, 933 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 5 రూపాయిలు పెరిగి 9,105 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర 4 రూపాయిలు పెరిగి రూ.7,450 వద్ద ట్రేడ్ అవుతోంది.

# వైరల్ వయ్యారి పాటకి అదిరిపోయే

## స్టెప్పులు వేసిన బామ్మ..వీడియో వైరల్

**రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం** అందించిన తాజా చిత్రర జూనియర్థ్ ఇప్పటికే సంగీత పరంగా హైప్‌ను సంపాదించుకుంది. ముఖ్యంగా వైరల్ వయ్యారి నేనే.. అనే పాట సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ పాటకు యువత చిన్నారుల నుంచి వృద్ధుల వరకు కాలు కదిపేలా చేస్తోంది. గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడి తెరంగేట్రం ఈ చిత్రంతో పారిశ్రామికవేత్త గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతున్నారు. రాధాకృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమాను వైబ్రెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై రజనీ కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. వైరల్ వయ్యారి సాంగ్.. స్టెప్పుల హంగామా వైరల్ వయ్యారి నేనే.. వయసొచ్చిన అణుబాంబును" అనే పాట



ఈ సినిమా సాంగ్స్‌లో హైలైట్. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, షార్ట్స్ అన్నీ ఈ పాట స్టెప్పులతో నిండి ఉన్నాయి. శ్రీలీల చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ యువతను ఆకట్టుకుంటోంది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో స్టార్ల సందడి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్కు స్టార్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై బిగ్ టికెట్ ఆవిష్కరించారు. ఈ వేడుకలో జరిగిన ఓ ఆసక్తికర ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బామ్మ స్టెప్పులు.. స్టేజ్ మీద హంగామా ఈ ఈవెంట్‌లో వృద్ధ మహిళ ఒకరు వైరల్ వయ్యారి" పాటకు ఉత్సాహంగా డ్యాన్స్ చేయడం అందరినీ ఆకట్టుకుంది. ఆమె ఎనర్జీ చూసిన యాంకర్ సుమ కూడా వెంటనే స్టేజ్‌పై చేరి డ్యాన్స్ చేశారు. ఆ బామ్మ మరెవరో కాదు.. టీవీ, సినిమాల్లో బామ్మ పాత్రలతో అభిమానుల మనసు దోచిన నటి మణి. వృద్ధురాలిగా కనిపించినా ఆమె డ్యాన్స్‌లో ఉన్న జోష్‌కి ప్రేక్షకులు ఆశ్చర్య పోయారు. వీడియోలు వైరల్ అవుతున్న వేళ, నెటిజన్లు బామ్మ మాస్!", ఇలాంటిదే మాకు కావాలి" అంటూ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు. సినిమా పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి ఇప్పటికే పాటలకు, ప్రమోషన్ ఈవెంట్స్‌కి వచ్చిన స్పందనను చూస్తుంటే జూనియర్థ్ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కిరీటి – శ్రీలీల జోడీ, దేవిశ్రీ సంగీతం, భారీ ప్రమోషన్స్ అన్నీ కలిసి ఈ సినిమాకు సాలిడ్ బజ్‌ను తీసుకొచ్చాయి.

# రాహుల్‌ను పొగడ్తలతో ముంచెత్తిన ఓవైస్ షా

## భారత క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ పై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఒవైస్ షా

భారత క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ పై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఒవైస్ షా ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్‌సచిన్ ట్రోఫీ 2025 సిరీస్‌లో రాహుల్ అద్భుత ప్రదర్శనలతో భారత జట్టులో కీలక పాత్ర పోషిస్తున్నాడు. రెండు శతకాలు (137 – హెడింగ్లీ, 100 – లార్డ్స్)లో ఆకట్టుకున్న రాహుల్, తన బ్యాటింగ్ ప్రతిభను మరోసారి నిరూపించుకున్నాడు. ఈ ప్రదర్శనలతో రాహుల్ భారత జట్టులో తదుపరి స్టార్ బ్యాటర్‌గా ఎదుగుతాడని, విరాట్ కోహ్లీ తరహాలో నాయకత్వ భాధ్యతలు నిర్వర్తించే స్థాయికి చేరుకుంటాడని ఒవైస్ షా అభిప్రాయపడ్డాడు. గత టెస్టులలో ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ గడ్డపై నాలుగు టెస్టు శతకాలు నమోదు చేసి, దిలీప్ వెంగస్కార్, సచిన్ టెండూల్కర్ రికార్డులను సమం చేసిన రాహుల్, రాహుల్ ద్రవిడ్ (6 శతకాలు) తర్వాత ఈ ఘనత సాధించిన ఆటగాడిగా నిలిచాడు. గత టెస్టులలో లార్డ్స్ సెంచరీతో పాటు, హెడింగ్లీ టెస్ట్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 137 పరుగులు, ఎడ్జ్‌బాస్టన్‌లో 55 పరుగులు చేసిన రాహుల్, భారత విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఈ సిరీస్‌లో భారత్ తరఫున శుభ్‌మన్ గిల్ 607 పరుగులతో టాప్ స్కోరర్ కొనసాగుతుండగా, పంత్ 425 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. కేఎల్ రాహుల్ 375 పరుగులతో మూడో స్థానంలో నిలిచాడు. అతి త్వరలోనే రాహుల్, శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి టీమిండియా టాప్ బ్యాటర్‌గా నిలుస్తాడని ఒవైస్ షా అన్నాడు. ప్రధాన బ్యాటర్ తాజాగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన ఈ ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ప్రస్తుతం కేఎల్ రాహుల్ విరాట్ కోహ్లీకి ప్రత్యామ్నాయ ఆటగాడిగా మారాడనిపిస్తోంది. కోహ్లీ క్రీజులో ఉన్నప్పుడు అతనే ప్రధాన బ్యాటర్‌గా ఉండేవాడు. అప్పుడు రాహుల్ సాధారణ బ్యాటర్‌గానే కొనసాగేవాడు. కానీ ఇప్పుడు రాహుల్ ప్రధాన బ్యాటర్‌గా మారాడు. వాస్తవానికి అతను రాణించాల్సిన సమయం ఇదే. విరాట్ కోహ్లీ లేకుండా జరుగుతున్న తొలి సిరీస్ ఇది. శుభ్‌మన్ గిల్ కూడా అద్భుతంగా ఆడాడు. అతను ఇలా ఆడుతాడని నేను అస్సలు ఊహించలేదు. శుభ్‌మన్ గిల్ కంటే కేఎల్ రాహుల్‌పైనే టీమిండియా నమ్మకం పెట్టుకోవచ్చు. మరో శతకం ఒవైస్ షా, స్కై స్పోర్ట్స్ కామెంటరీలో మాట్లాడుతూ, కోహ్లీ తరహాలో రాణించగలిగే సత్తా రాహుల్‌కు ఉందనేది నా అభిప్రాయం. అతని టెక్నిక్, టెంపర్‌మెంట్ అద్భుతం. మరో 1015 మ్యాచ్‌ల్లో రాహుల్, శుభ్‌మన్ గిల్ ను వెనక్కి నెట్టేస్తాడు. మరో 12 నెలల సమయంలో అతను పరుగుల వరద పారించి టీమిండియా సూపర్ స్టార్‌గా ఎదుగుతాడు. అని ఒవైస్ షా పేర్కొన్నాడు. లీడ్స్‌లో శతకం(137) బాదిన కేఎల్ రాహుల్, లార్డ్స్‌లో 100 మరో శతకం సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దాంతో ఐదు టెస్టుల సిరీస్‌లో 12తో వెనుకంజలో నిలిచింది. ఇరు జట్ల మధ్య జులై 23 నుంచి నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది.



# 150 దేశాలపై ప్రతీకార సుంకాలు

**డొనాల్డ్ ట్రంప్ :** ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 150కిపైగా దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఈమేరకు ఆయా దేశాలకు సుంకాల రేట్లు తెలియజేస్తూ లేఖలు పంపనున్నట్లు వెల్లడించారు. 150కిపైగా దేశాలకు నోటీసులు పంపించనున్నామని, అందులోనే సుంకం రేటు పేర్కొంటామని చెప్పారు. ఈ దేశాలన్నింటికీ ఒకే విధంగా సుంకాలు ఉంటేఉంటాయని వ్యాఖ్యానించారు. అవన్నీ పెద్ద దేశాలు కాదని, తమతో అంతగా వ్యాపారం చేయవని పేర్కొన్నారు. ఈ సుంకాలు 10 లేదా 15 శాతం ఉంటే అవకాశం ఉందని చెప్పారు. ఆర్థికపరమైన ఆంక్షల మరోవైపు రష్యాతో వాణిజ్యం దేశాలపై 500 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఓ బిల్లును కూడా తీసుకురానున్నట్లు రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం ఇటీవల తెలిపారు. ఇదేవిధమైన ప్రకటన నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ చేశారు. రష్యాతో వ్యాపారం కొనసాగించే దేశాలు ఆర్థికపరమైన ఆంక్షలను ఎదుర్కోవలసి వస్తుందని భారత్, చైనా, బ్రెజిల్‌ని హెచ్చరించారు. రష్యా నుంచి చమురు, సహజ వాయువు దిగుమతి చేసుకుంటున్న దేశాలపై అదనంగా 100 శాతం ఆంక్షలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. మీరు భారత ప్రధాని అయినా, చైనా అధ్యక్షుడు అయినా లేక బ్రెజిల్ అధ్యక్షుడు అయినా.. రష్యాతో వాణిజ్యం ఇంకా కొనసాగిస్తూ వారి చమురు, గ్యాస్‌ని కొనుగోలు చేస్తుంటే మీపై అదనంగా 100 శాతం ఆంక్షలు విధిస్తాను అంటూ రూట్ ప్రకటించారు. రష్యాఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి మారిన నేపథ్యంలో నాటో ప్రధాన కార్యదర్శి నుంచి ఈ హెచ్చరికలు జారీకావడం గమనార్హం. ఈ మూడు దేశాల నాయకులు శాంతి చర్చలపై దృష్టి కేంద్రీకరించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. శాంతి చర్చలకు తాను చేస్తున్న హెచ్చరికను ఈ మూడు దేశాల నాయకులు పరిగణనలోకి తీసుకోని పక్షంలో తీవ్రంగా నష్టపోతారని కూడా ఆయన హెచ్చరించారు. శాంతి చర్చలకు




కట్టుబడి ఉండాలని పుతిన్‌ని ప్రత్యక్షంగా పిలుపునివ్వాలని మూడు దేశాల నాయకులను ఆయన కోరారు. శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోవాలని పుతిన్‌కి ఫోన్ చేసి నేరుగా చెప్పాలని ఆయన తెలిపారు. అలా చేయకపోతే భారత్, బ్రెజిల్, చైనా భారీస్థాయిలో దెబ్బ తింటాయని ఆయన చెప్పారు. కాగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాలపై భారీ స్థాయిలో సుంకాలు విధిస్తామని ఇటీవలే ప్రకటించారు. అంతేగాక ఉక్రెయిన్‌తో 50 రోజుల్లో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోకపోతే రష్యా ఎగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు.

# లేఆఫ్స్‌తో ఉద్యోగులకు షాక్ ఇచ్చిన ఇంటెల్

**చిప్ తయారీ సంస్థ ఇంటెల్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది.** ఈ వారం యునైటెడ్ స్టేట్స్‌లో 5,000 మందికిపైగా ఉద్యో



గాలను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది గతంలో ప్రకటించిన 4,000 ఉద్యోగాల తగ్గింపు అంచనాకు మించి ఉంది. ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే, 4 వేల మంది కాదని, 5 వేల మందిని తొలగిస్తున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ వారంలోనే అమెరికా వ్యాప్తంగా తొలగింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా లే ఆఫ్‌లు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఒరెగాన్, కాలిఫోర్నియాలో ఎక్కువగా తొలగింపులు ఉంటాయని పేర్కొంది. పునర్వ్యవస్థీకరణ ఇందులో కాలిఫోర్నియా ఆఫీస్ నుంచి 1,935 మంది, ఒరెగాన్ యూనిట్ నుంచి 2,392 మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నట్లు తెలిసింది. అరిజోనా కార్యాలయం నుంచి 696 మందిపై వేటు పడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్‌బు టాన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే లేఆఫ్స్‌ను ప్రకటించింది.

# అమర్నాథ్ యాత్రకు తాత్కాలిక విరామం

**అమర్నాథ్ యాత్రకు, జూలై 17 :** జమ్మూ కశ్మీర్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రసిద్ధి గాంచిన అమర్నాథ్ యాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అధికారులు యాత్రికుల భద్రత దృష్టిలో ఉంచుకొని పహల్గామ్ మరియు బల్తాల్ బేస్ క్యాంపుల వద్ద యాత్రను నిలిపివేశారు. వర్షాల కారణంగా ట్రాక్స్ దెబ్బతినడంతో మరమ్మతుల కోసం సమయాన్ని కేటాయించాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. పంచతరణి క్యాంప్ వరకు వచ్చిన వారికే ముందుకు అనుమతి ప్రస్తుతం యాత్ర పూర్తిగా నిలిపివేయబడినప్పటికీ, ఇప్పటికే పంచతరణి క్యాంప్ వద్దకు చేరుకున్న భక్తులకు మాత్రమే ముందుకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు. ట్రాక్‌లోని పరిస్థితిని అనుసరించి ముందు జాగ్రత్త చర్యలతో యాత్రికులను గమ్యస్థానానికి రవాణా చేస్తున్నారు. అయితే వాతావరణం కొంత మెరుగుపడితే రేపటి నుంచే యాత్ర పునః ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు లక్షలాది భక్తులకు అమరనాథుడి దర్శనం ఈ ఏడాది అమర్నాథ్ యాత్ర విజయవంతంగా కొనసాగుతుండగా, ఇప్పటివరకు దాదాపు 2.47 లక్షల మంది భక్తులు అమరనాథుడిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం లక్షల మంది భక్తులు పాల్గొనే ఈ పవిత్ర యాత్రలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వాతావరణం మార్పులకు అనుగు



ణంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటుండటంతో యాత్రికుల భద్రతపై పూర్తి నమ్మకాన్ని కలిగిస్తోంది.

# సన్యాసులకు వలపు వల.. రూ.102 కోట్లు వసూలు చేసిన యువతి

**థాయ్‌లాండ్ దేశంలో :** థాయ్‌లాండ్ దేశంలో సంచలనం రేపుతున్న ఘటనలో ఒక యువతి బౌద్ధ సన్యాసులను టార్గెట్ చేసి భారీగా డబ్బు వసూలు చేసినట్లు వెల్లడైంది. 30 ఏళ్ల విలావన్ ఎమ్సావత్ అనే యువతి ˇవలపు వల్లతో 9 మంది సన్యాసులను మోసగించింది. తన అందచందాలతో వారిని ఆకర్షించి, వారికి దగ్గరవుతూ సన్నిహితంగా ఫోటోలు, వీడియోలు తీసి వారిని బ్లాక్‌మెయిల్ చేసింది. ఈ బ్లాక్ మెయిల్ ద్వారా ఆమె దాదాపు రూ. 102 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. సన్యాసం వదిలిన వ్యక్తితో మిస్టరీ వెలుగులోకి విలావన్ బెదిరింపులకు ఓ బౌద్ధ సన్యాసి తీవ్రంగా నలిగిపోయి చివరకు సన్యాసం కూడా విడిచిపెట్టాడు. అతని తరఫున జరిగిన విచారణలో ఈ వ్యవహారంపై అధికారులు దృష్టి సారించగా అసలు మోసం బహిర్గతమైంది. బ్లాక్ మెయిల్ వ్యవహారంలో యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతి గతంలో కూడా ఈ తరహా మోసాలకు పాల్పడిందని అనుమానిస్తున్నారు. మిస్ గోల్ఫ్ పేరుతో బలైన బాధితుల వివరాలు సేకరణ విలావన్ మిస్ గోల్ఫ్ అనే నామంతో సోషల్ మీడియాలో సన్యాసులతో పరిచయాలు ఏర్పరుచుకునే ప్రయత్నాలు చేసింది. బాధితుల వివరాలను ఇప్పుడు పోలీసులు సేకరిస్తున్నారు. ఆమె మోజులకు బలైన ఇతరులు కూడా ఉండొచ్చన్న కోణంలో అధికారులు విచారణను విస్తరిస్తున్నారు. థాయ్‌లాండ్‌లో బౌద్ధ సన్యాసులకు ఉన్న గౌరవాన్ని దెబ్బతీసే ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



# నిమిష ప్రియకు

## క్షమాభిక్ష పై స్పందించిన మహదీ కుటుంబం

యెమెన్ లో మరణశిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిష ప్రియ మరణశిక్ష వాయిదా పడింది. ఈ కేసులో హత్యకు గురైన తలాల్ అబ్దో మహదీ సోదరుడు అబ్దెల్ ఫతేహ్ మహదీ



ఓ మీడియాతో మాట్లాడారు. తలాల్ అబ్దో మహదీ హత్య కేసులో నిమిష ప్రియను స్థానిక కోర్టు దోషిగా తేల్చి మరణ శిక్ష విధించింది. జూలై 16న ఆమెకు మరణశిక్ష అమలు చేయాల్సి ఉండగా, అది వాయిదా పడినట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. 2017 లో తలాల్ మహదీ మృతదేహాన్ని నీటి ట్యాంక్ నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరణశిక్ష పడిన 34 ఏళ్ల నిమిష ప్రియ ప్రస్తుతం యెమెన్ రాజధాని సనాలోని సెంట్రల్ జైలులో ఉన్నారు. తలాల్‌కు అధికమొత్తంలో మత్తుమందు ఇచ్చి చంపేసి, అతని శరీరాన్ని ముక్కలు చేసినట్లు నిమిష ప్రియపై అభియోగాలు నమోదయ్యాయి. ఈ ఆరోపణలను నిమిష ప్రియ తిరస్కరిస్తున్నారు.


# కూర్చున్న భాగములో

## శ్రీనివాసుడు

**వెంకటేశ్వర స్వామి ఆలయం :** శ్రీనివాసుని మామగారు ఆకాశరాజు సొంత సోదరుడు తొండమాన్ చక్రవర్తి. విశ్వకర్మ సహాయంతో సప్తగిరుల పై శ్రీనివాసుడి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తాడు. ప్రతిరోజూ తన గ్రామం నుంచి తిరుమల వచ్చి ఆ శ్రీనివాసుడిని భక్తిశ్రద్ధలతో పూజి స్తుంటాడు. అలా చాలా కొన్ని రోజులు సేవించిన సంవత్సరాల అనంతరం తొండమాన్ చక్ర వర్తికి వార్థక్యం వచ్చింది. ఇక, తనకు ఓపిక క్షీణించిందని, తాను ఇక తిరుమలకు వచ్చి ఆ శ్రీనివాసుడిని కొలవలేనని ఎంతో బాధపడ్డాడు. తన ప్రియభక్తుని బాధకు పరిహారంగా ఆయన ఇంటనే స్వయంభువుగా శ్రీనివాసుడు వెలిసిన క్షేత్రమే ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తొండ మనాడు". ఈ గ్రామం అసలు పేరు తొండ మా న్పురం. ఒక చేతితో యోగముద్ర, మరో చేత అభయ హస్తం కలిగి శ్రీదేవి, భూదేవి సమేతు డుగా కూర్చున్న భంగిమలో శ్రీనివాసుడు దర్శనమిచ్చే ఆలయం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం". అయితే, ఈ దేవాలయం గురించి భక్తులకు అంతగా తెలియదు. కూర్చున్న భంగి మలో శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చే దేవాలయం ప్రపంచంలో ఇది ఒక్కటేనేమో! చాలా ప్రశాంత వాతావరణంలో ఉంటుంది ఈ దేవాలయం. ఈ దేవాలయాన్ని 2008వ సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనం చేసుకుంది. ప్రధాన ప్రవేశ ద్వారానికి రాజగోపురం ఉంటుంది. రాజగోపురం ఎగువన మూడు అంచెలను కలిగి ఉంటుంది. ప్రధాన ప్రవేశ ద్వారానికి రాజగోపురం ఉంటుంది. రాజగోపురం ఎగువన మూడు అంచెలను కలిగి ఉంటుంది. ఆలయ ప్రాంగణంలో ప్రధాన రాజగోపురం ఎగువన మూడు అంచెలను కలిగి ఉంటుంది. ఆలయం ముందు బలిపీఠం, ధ్వజస్తంభం, గరుడాళ్వార్ మండపాలు ఉన్నాయి. ఎలా చేరుకోవాలి? తిరుపతి శ్రీకాళ హస్తి రహదారిలో తిరుపతికి 33 కి.మీ. దూరంలో ఉంటుంది ఈ గ్రామం. శ్రీ కాళహస్తి నుంచి 8 కి.మీ. దూరంలో ఉంటు ంది. ప్రతి బస్సు ఈ స్టేజ్లో ఆగుతుంది. రోడ్డు మీద నుంచి కనిపించే పక్కదారి నుంచి అయిదు కి.మీ. దూరం ప్రయా ణించాలి. ఈ అయిదు కి.మీ. స్వంత వాహనం లేనివారు ఆటోలను ఆశ్రయించాలి.

# మై బేబీ ట్రైలర్ చూసారా?

**తమిళనాడులో :** తమిళంలో ఇటీవల విడు దలై హిట్ టాక్ సొంతం చేసుకున్న చిత్రం దీవితి, తెలుగులో మై బేబి పేరుతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాను ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. జూలై 18న ఈ సినిమా థియేటర్లల్లో విడుదల కానుంది. గతంలో ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్ మాల్, పిజ్జా వంటి హిట్ తమిళ డబ్బింగ్ చిత్రాలను అందించిన సురేష్ కొండేటి, ఇప్పుడు మరోసారి సరికొత్త భావోద్వేగ కథతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సినిమాకు దర్శకత్వం వహించిన నెల్సన్ వెంకట్, ఆసుపత్రులపై ఆధారిత మాఫియా నేపథ్యంలో ఒక భావోద్వేగ కథను తెరపై చూపించారు.



# ఐసీసీ రేటింగ్ పాయింట్లలో కోహ్లీ రికార్డ్

## టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తన క్రికెట్ కెరీర్‌ను మరో విశిష్ట ఘనతతో ఆలంకరించుకున్నాడు. మూడు ఫార్మాట్లలోనూ ఐసీసీ రేటింగ్‌లో 900కు పైగా పాయింట్లు సాధించిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో 937, వన్డేల్లో 909 పాయింట్లను సాధించగా, తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌లో 909 రేటింగ్ పాయింట్లు నమోదు చేశాడు. దీంతో టెస్ట్, వన్డే, టీ20 ఫార్మాట్లలో 900 పాయింట్ల మైలురాయిని దాటిన ఏకైక ఆటగాడిగా అవతరించాడు. ఇక, ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో విరాట్ వరుసగా 1202 రోజులు అగ్రస్థానంలో నిలిచాడు. క్రికెట్ చరిత్రలో ఏ ఆటగాడూ సాధించని రికార్డు ఇది. 2018లో అత్యధిక పరుగులతో కోహ్లీ ఒకేసారి టెస్టులు, వన్డేలు, టీ20ల్లో నంబర్ వన్ ఐసీసీ ర్యాంక్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇంతకుముందు ఈ ఘనతను ఆసీస్ స్టార్ క్రికెటర్ రికీ పాంటింగ్ మాత్రమే సాధించాడు. వ్యక్తిగత ఘనతలతో మూడు ఫార్మాట్లలోనూ నంబర్ 1 ర్యాంక్‌ను విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్, మాథ్యూ హేడెన్, జస్‌ప్రీత్ బుమ్రా మాత్రమే పొందారు. కానీ, ఒకేసారి అన్ని ఫార్మాట్లలో పాంటింగ్ మాత్రమే. కాగా, కోహ్లీ టీ20తో పాటు టెస్టులకు వీడ్కోలు పలికి వన్డేల్లో కొనసాగుతున్న విషయం తెలిసిందే. విరాట్ కోహ్లీ అనేది ఒక్క క్రికెటర్ పేరు కాదు – అది క్రికెట్‌కు అంకితభావం, పట్టు, పరాక్రమానికి చిహ్నం. ఐసీసీ రేటింగ్ రికార్డులు, వరల్డ్ కప్ విజయాలు, ఎన్నో వ్యక్తిగత ఘనతలతో కోహ్లీ పేరు భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలి చిపోతుంది.



# సిరియాకు చుక్కలు చూపిస్తోన్న ఇజ్రాయిల్

**ఇజ్రాయెల్, సిరియాల మధ్య** ఉద్రిక్తతలు గత కొంతకాలంగా కొనసాగుతున్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ సిరియాపై చేపట్టిన దాడులకు ప్రధానంగా అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా, సిరియాలో జరుగుతున్న అంతర్గత సంఘర్షణలు, ఇరాన్ ప్రభావం, డ్రూజ్ మైనారిటీ రక్షణ వంటి అంశాలు ఈ దాడులకు దారితీస్తున్నాయి. ఇజ్రాయిల్ దాడులకు కారణాలు సిరియాలోని స్వైదా ప్రావిన్స్ లో డ్రూజ్ మిలీషియా మరియు సిరియా ప్రభుత్వ బలగాల మధ్య ఇటీవల తీవ్ర ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణల్లో 250 మందికి పైగా ప్రజలు మరణించారని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో డ్రూజ్ ప్రజలను రక్షించడానికి తాము జోక్యం చేసుకుంటున్నామని ఇజ్రాయెల్ ప్రకటించింది. డ్రూజ్ వర్గం ఇజ్రాయెల్‌లో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారు, మరియు ఇజ్రాయెల్ వారిని తమ సోదర వర్గంగా పరిగణిస్తుంది. సిరియా బలగాలు డ్రూజ్‌లపై దాడులను ఆపకపోతే తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరించారు. మిలిటరీ స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ సిరియాలో తన సైనిక ఉనికిని పెంచుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఇరాన్ మద్దతు ఉన్న మిలిటెంట్ గ్రూపులు, ముఖ్యంగా హిజ్బుల్లా, సిరియా భూభాగం నుంచి ఇజ్రాయెల్‌పై దాడులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉండ టాన్ని ఇజ్రాయెల్ తీవ్రమైన ముప్పుగా భావిస్తుంది. ఇజ్రాయెల్ తన సరిహద్దులకు సమీపంలో శత్రు శక్తులు బలపడటాన్ని నిరోధించడానికి సిరియాలోని ఇరాన్ సంబంధిత ఆయుధ కర్మాగారాలు, మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తూ ఉంటుంది. బషర్ అల్‌అసద్ పాలన పతనం తర్వాత తలెత్తిన పరిస్థితులు 2024 డిసెంబర్‌లో బషర్ అల్‌అసద్ పాలన పతనమైన తర్వాత సిరియాలో తలెత్తిన అస్థిరతను ఇజ్రాయెల్ తన ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోంది. ఈ సంక్షోభం, సిరియాలోని సైనిక స్థావరాల్లో వదిలివెళ్ళిన ఆయుధాలు తిరుగుబాటుదారుల చేతికి చిక్కకుండా నిరోధించడానికి వైమానిక దాడులు చేస్తోంది. అలాగే, సిరియా రక్షణ శాఖకు చెందిన పరిశోధన కేంద్రాన్ని కూడా నేలకూల్చింది. ఇజ్రాయెల్ దీర్ఘకాలంగా సిరియాలో ఇరాన్ సైనిక ఉనికిని, ఇరాన్ మద్దతు ఉన్న మిలిటెంట్ గ్రూపులైన హిజ్బుల్లా వంటి వాటి కార్యకలాపాలను తమ జాతీయ భద్రతకు ముప్పుగా పరిగణిస్తుంది. ఇరాన్ తన ఆయుధాలను, మిలిటెంట్లకు మద్దతును సిరియా మీదుగా లెబనాన్‌లోని హిజ్బుల్లాకు చేరవేస్తుందని ఇజ్రాయెల్ ఆరోపిస్తుంది. ఈ రవాణా మార్గాలను నిరోధించడానికి ఇజ్రాయెల్ తరచుగా సిరియా భూభాగంలో దాడులు చేస్తుంది. డెమిలిటరైజ్డ్ జోన్" ఇజ్రాయెల్, గోలన్ హైట్స్ సమీపంలోని దక్షిణ సిరియాలో డెమిలిటరైజ్డ్ జోన్" (సైనిక రహిత ప్రాంతం) ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ ప్రాంతంలో సిరియా బలగాలు లేదా ఇరాన్ మద్దతు ఉన్న మిలిటెంట్ల ఉనికి తమ భద్రతకు ప్రమాదకరమని ఇజ్రాయెల్ భావిస్తోంది. సిరియా బలగాలు తమ సరిహద్దుల నుండి దూరంగా ఉండకపోతే దాడులను పెంచుతామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరించారు. బలహీనమైన సిరియాను కోరుకోవడం: చాలా మంది విశ్లేషకులు ఇజ్రాయెల్ సిరియాలో బలహీనమైన కేంద్రీకృత ప్రభుత్వాన్ని కోరుకుంటుందని నమ్ముతారు. ఇది దేశాన్ని మతపరమైన, స్వయంపాలిత ప్రాంతాలుగా విభజించడం ద్వారా తమకు ఎటువంటి ముప్పు రాకుండా చూసుకోవచ్చని ఇజ్రాయెల్ భావించవచ్చని అంటున్నారు.

